# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్ 25.07.2025 | 24 క్యారెట్లు 10,096.00 | కిలో వెండి 1,27,900 | 26 °C | సంపుటి:3 | సంచిక:207

www.vishalabharati.com


## కేటీఆర్ ని కలిసిన క్యామ మల్లేష్



తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు కోసం నిత్యం శ్రమించే నాయకులు, యువతకు మార్గదర్శకంగా నిలుస్తూ తెలంగాణను గ్లోబల్ హబ్ గా తీర్చిదిద్దిన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని భువనగిరి పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్ తెలిపారు.

- పెద్ద అంబర్ పేట్, విశాలభారతి



## రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు..

# రాకపోకలు బంద్!

- తెలంగాణవ్యాప్తంగా గత మూడు రోజులుగా భారీ వర్షాలు
- వర్షాలతో హైదరాబాద్ నగరంలో జనజీవనం స్తంభించింది
- జిల్లాల్లో పరిస్థితి మరింత దారుణంగా మారింది
- ములుగు, మహబూబాబాద్ జిల్లాలపై ఎక్కువగా వర్ష ప్రభావం
- భద్రాచలం, ములుగు జిల్లాల మధ్య నిలిచిన రాకపోకలు
- మహబూబాబాద్‌లో మున్నేరు, పాకాల వాగులు ఉప్పొంగుతున్నాయి
- ఏకంగా 15 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి

తెలంగాణవ్యాప్తంగా గత మూడు రోజులుగా దంచికొడుతున్న వర్షాలతో హైదరాబాద్ నగరంలో జనజీవనం స్థంభిస్తుంటే, జిల్లాల్లో పరిస్థితి మరింత దారుణంగా మారింది. ముఖ్యంగా భారీ వర్షాల ప్రభావం ములుగుజిల్లా, మహబూబాబాద్ జిల్లాలపై కనిపిస్తోంది. ములుగు జిల్లాలోని ఒక్క వెంకటాపురం మండలంలోనే ఏకంగా 30 గంటల్లో 40 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైదంటే పరిస్థితి అర్దం చేసుకోవచ్చు.

2 లో

- విశాలభారతి, స్టేట్ బ్యూరో

## దేశానికి దిక్సూచిలా తెలంగాణ

# కులగణన సర్వే



- సోనియా ఇచ్చిన రాష్ట్రంలో రాహుల్ హామీని అమలు చేశాం
- సర్వే దేశానికి రోల్ మోడల్ గా నిలుస్తుంది- సీఎం రేవంత్ రెడ్డి
- ఎంపీలకు ఢిల్లీ ఏఐసీసీ కార్యాయలంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్
- క్షుణ్ణంగా చేపట్టిన సర్వే 88 వేల పేజీల డాటా ఉంది
- బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు
- బిల్లులను పార్లమెంట్‌లో ఆమోదానికి ఒత్తిడి తేవాలి
- భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ కుల గణనకు హామీ
- ఫిబ్రవరి 4ను తెలంగాణలో సామాజిక న్యాయ దినోత్సవం

2 లో

తెలంగాణలో తమ ప్రభుత్వం ఇంటింటికి తిరిగి ప్రజల స్వీయ ధ్రువీకరణ పత్రంతో సేకరించిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ కుల సర్వే దేశానికి రోల్ మోడల్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సమగ్ర వివరాలతో.. క్షుణ్ణంగా చేపట్టిన సర్వేకు సంబంధించి 88 వేల పేజీల డాటా తమ వద్ద ఉందని సీఎం తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే చేపట్టిన తీరు.. ఆ సర్వే ఆధారంగా తెలంగాణ ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు, విద్యా, ఉపాధి రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభలో ఆమోదించిన బిల్లులను పార్లమెంట్‌లో ఆమోదానికి ఒత్తిడి తెచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ ఎంపీలకు ఢిల్లీ ఏఐసీసీ కార్యాయలంలో గురువారం సాయంత్రం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. - విశాలభారతి, స్టేట్ బ్యూరో



## ఓరుగల్లుకు సీఎం

# స్పెషల్ గిఫ్ట్..!

- ప్రభుత్వం వరంగల్ అభివృద్ధిపై ఫోకస్ చేస్తుంది
- దీనిపై అనేక కీలక నిర్ణయాలను తీసుకుంటుంది
- ఆగస్టు 15వ తేదీన స్పోర్ట్స్ స్కూల్ ప్రారంభం
- జయేష్ రంజన్ సానుకూల స్పందన
- స్పోర్ట్స్ స్కూల్ తో పాటు క్రికెట్ స్టేడియం
- ఉనికిచర్ల దగ్గర 50 ఎకరాల స్థలం కేటాయింపు

2 లో

## కేటీఆర్‌కి ముద్దు పెట్టబోయిన యువతి

- ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు
- తెలంగాణ భవన్ లో బర్త్ డే నిర్వహించారు
- పార్టీ శ్రేణులు, అభిమానుల మధ్య కేక్ కట్ చేశారు
- విషెస్ చెప్పడానికి కేటీఆర్ దగ్గరకి వెళ్లిన మహిళ
- కేటీఆర్ ను ముద్దు పెట్టుకోవాలని ప్రయత్నించింది
- 20 మంది స్టూడెంట్స్ కు సైకిళ్లను గిఫ్ట్ గా ఇచ్చారు.
- తండ్రి కేసీఆర్ ను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు జులై 24న జరిగాయి. కేటీఆర్ బర్త్ డే సందర్భంగా పార్టీ శ్రేణులు, అభిమానులు ఆయన పుట్టిన రోజు వేడుకల్ని ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ భవన్ లో ఆయన బర్త్ డే వేడుకలను నిర్వహించారు. అయితే ఓ మహిళ కేటీఆర్ వద్దకు వచ్చి సెల్ఫీ దిగింది. అనంతరం ఆమె చేసిన పని చూస్తే ఎవరైనా షాక్ అవ్వాల్సిందే. ఇందుకు సంబంధించిన కథనాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.

జులై 24న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బర్త్ డే సందర్భంగా పార్టీ శ్రేణులు, అభిమానులు ఆయన పుట్టిన రోజు వేడుకల్ని ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ భవన్ లో కేటీఆర్ కేకు కట్ చేశారు. అయితే ఓ మహిళ

... మిగతా 2 లో



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** మల్లారెడ్డి విద్యా సంస్థల ఓనర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డిపై ఐటీ దాడులు జరుగుతున్నాయి. మల్లారెడ్డితో పాటు ఆయన కుటుంబ సభ్యుల ఇళ్లు, విద్యాసంస్థల్లో సోదాలు చేస్తున్నారు. ఇంజనీరింగ్, మెడికల్ సీట్ల కోసం విద్యార్థుల నుంచి భారీ మొత్తంలో నగదు వసూలు చేశారనే ఫిర్యాదులురావడంతో మల్లారెడ్డి కుమారుడు భద్ర రెడ్డి, ప్రీతి రెడ్డి ఇళ్లలో కొనసాగుతున్నాయి.

## మల్లారెడ్డి ఫ్యామిలీపై మరోసారి

# ఐటీ ఎటాక్..!

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డిపై ఐటీ దాడులు
- కుటుంబ సభ్యుల ఇళ్లు, విద్యాసంస్థల్లో సోదాలు
- ఇంజనీరింగ్, మెడికల్ సీట్ల కోసం భారీగా నగదు వసూలు
- కన్వీనర్ కోటా సీట్లను అమ్ముకున్నారన్న ఫిర్యాదులు
- 2022లో సుదీర్ఘంగా సోదాలు నిర్వహించిన ఈడీ
- ఐటీ అధికారులు వచ్చినట్లు ఫేక్ ప్రచారం

... మిగతా 2 లో

## రాజకీయంగా ఎదగాలంటే కేటీఆర్‌ను ఫాలో అవ్వండి



**మల్కాజిగిరి, విశాలభారతి:**
బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజకీయ అనుభవం అందరికీ ఆదర్శమని గౌతం నగర్ డివిజన్ కార్పొరేటర్ సునితా రాము యాదవ్ అన్నారు. గురువారం కేటీఆర్ జన్మదినం సందర్భంగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు మల్కాజిగిరి చౌరస్తాలో కేక్ కట్ చేసి సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాము యాదవ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అయిన కల్వకుంట్ల తారక రామా రావును ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సునీత రాము యాదవ్, మాజి కార్పొరేటర్ జగదీష్ గౌడ్, పరశురామ్ రెడ్డి, మురుగేష్, హన్మంత్ రావు, అమీనుద్దీన్, శ్రీనివాస్ గౌడ్, సతీష్, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశానికి దిక్సూచిలా తెలంగాణ కులగణన సర్వే



ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ కుల గణనకు హామీ ఇచ్చారన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 2024, ఫిబ్రవరి 4వ తేదీతో సర్వేను ప్రారంభించి 2025, ఫిబ్రవరి 5వ తేదీనాటికి ఏడాది కాలంలో ఆ మొత్తాన్ని పూర్తి చేశామని సీఎం తెలిపారు. అందుకే ఫిబ్రవరి 4ను తెలంగాణలో సామాజిక న్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని సీఎం వెల్లడించారు. కులగణన చేపట్టే సమయంలో అనేక మంది అగ్ర కులాల నాయకులు తన వద్దకు వచ్చి అభ్యంతరాలు, సందేహాలు వ్యక్తం చేశారని.. కాలనుగుణంగా మార్పులకు అవకాశం ఇవ్వాలని వారికి సూచించినట్లు సీఎం తెలిపారు.

ప్రత్యేక రాష్ట్రం కోసం 60 ఏళ్ల పాటు పోరాటాలు జరిగాయని, అనేక మంది అమరులయ్యారని.. కానీ 2009, డిసెంబరు 9న ప్రకటన చేయడంతో పాటు తెలంగాణ ఇచ్చి తెలంగాణ ప్రజల కలను సోనియా గాంధీ నెరవేర్చారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అదే తెలంగాణలో కుల గణనపై రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని తమ ప్రభుత్వం నెరవేర్చిందని సీఎం పేర్కొన్నారు. బీజేపీ నాయకులు చెప్పినవి ఏవీ చేయరని అందుకు విరుద్ధంగా గాంధీ కుటుంబం చెప్పిన ప్రతి మాటను నిలుపుకుంటుందని చెప్పారు. కుల గణనకు సంబంధించి తమ ప్రభుత్వం 56 ప్రశ్నలతో ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తి వద్దకు వెళ్లి సమాచారం సేకరించిందని, సర్వే సమయంలో అందుబాటులో లేనివారికి ఆన్ లైన్ ద్వారా, టోల్ ఫ్రీ ద్వారా నమోదు చేసుకునే అవకాశం కల్పించామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

సర్వే ప్రకారం తెలంగాణలో బీసీలు 56.36 శాతం ఉన్నారని సీఎం తెలిపారు. సర్వేలో 3.9 శాతం మంది తమది ఏ కులం కాదని ప్రకటించుకున్నారని ఇది తెలంగాణలో సరికొత్త పరిణామమని సీఎం చెప్పారు. అదే సమయంలో వీరంతా ఎవరని సర్వే చేసిన వారు స్వతంత్ర నిపుణుల బృందం పరిశీలించగా వాళ్లంతా ఇంగ్లీష్ విద్యను అభ్యసించిన ఉన్నత విద్యావంతులన్నారు. సర్వే ప్రకారం తాము స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఒక బిల్లు, విద్యా, ఉపాధి అవకాశాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ మరో బిల్లు ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించామని తెలిపారు.

బీజేపీ తొలి నుంచి బీసీలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని సీఎం విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లీగల్లీ కన్వర్టెడ్ బీసీ అన్నారు. తాము కుల గణన చేపట్టమని రాజ్‌నాథ్ సింగ్ పార్లమెంట్లో చెప్పారని సీఎం గుర్తు చేశారు. రైతుల నల్ల చట్టాల విషయంలో రాహుల్ గాంధీ గళం విప్పిన తర్వాత మోదీ వాటిని రద్దు చేసి క్షమాపణ చెప్పారని ఇప్పుడు రాహుల్ గాంధీ మాట మేరకు తెలంగాణ ప్రభుత్వం కులగణన చేపట్టిన తర్వాత కేంద్రం కుల గణనకు అంగీకరించిందని ఇదంతా రాహుల్ గాంధీ ఘనతేనని సీఎం అన్నారు.

తాము చేపట్టిన సర్వే దేశానికి రోల్ మోడల్ అని ఇది తెలంగాణ మోడల్ అని, నేను దీనిని రేర్ మోడల్ అంటున్నానని రేర్ అంటే ఏమిటో నేను త్వరలో వివరిస్తానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రాహుల్ గాంధీ హామీ మేరకు తమ ప్రభుత్వం కుల గణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను శాసనసభలో ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించామని, ఇక వాటిని లోక్‌సభ, రాజ్యసభల్లో ఆమోదింపజేసేందుకు రాహుల్ గాంధీ, ఖర్గే నాయకత్వంలో పోరాడాలని ఎంపీలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తాను, తన మంత్రులు, శాసనసభ్యులతో జంతర్ మంతర్ లో పోరాడతానని.. మీరు పార్లమెంట్ లో పోరాడాలని సీఎం కోరారు.

# రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు.. రాకపోకలు బంద్!

వెంకటాపురం, యాకన్నగూడెం వద్ద వాగు ఉద్ధృతికి తాత్కాలికంగా రాళ్ల వాగుపై ఏర్పాటు చేసుకున్న రోడ్డు కొట్టుకుపోవడంతో భద్రాచలం , ములుగు జిల్లాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. తప్పని సరి పరిస్థితిలో భద్రాచలం వెళ్లాల్సిన వారిని ఏటూరు నాగారం, మణుగూరు మీదుగా భద్రాచలం పంపుతున్నారు. ఇదిలా ఉంటే భారీ వర్షాల ప్రభావంతో వెంకటాపురం, మల్లాపురం గ్రామాల మధ్య ఉన్న వంతెన పూర్తిగా మునిగిపోవడంతో మల్లాపురం, రాచపల్లి, కర్రివాగు గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. ఇదిలా ఉంటే మహబూబాబాద్ జిల్లాలో మున్నేరు వాగు, పాకాల వాగులు ఉప్పొంగుతున్నాయి. కొత్తగూడెం మండలంలోని గాదేవాగు, గుంజేడుతోపు, గూర్కాపల్లి వాగు , కొత్తపల్లి వాగులు ఉప్పొంగుతున్నాయి. దీంతో ఆదిలక్ష్మీపురం,తిమ్మాపురం ,ముంద్రాయి గూడెం గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

గార్ల రాంపూర్ వద్ద మున్నేరు వాగు రోడ్లను ముంచెత్తి ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రాంపురం, గ్రాండాతి మడుగు, మధ్యవంచ, కొత్త తాండా గ్రామాలకు రాకపోకలు ఆగిపోయాయి. తెలంగాణవ్యాప్తంగా దంచికొడుతున్న వార్షాల ప్రభావం ములుగు, మహబూబాబాద్, ఖమ్మం, పాతవరంగల్, నిజామాబాద్, నల్గొండ జిల్లాలను అతలాకుతలం చేస్తోంది. భారీ వర్షాల ప్రభావంతో ములుగు జిల్లా మంగపేటలో 30 ఇళ్లు మునిగిపోయాయి. మంగపేట, ఏటూరినాగరం, గోవిందరావుపేట మండలాల్లో 20 సెంటిమీటర్లకు తక్కువ కాకుండా వర్షపాతం నమోదవుతోంది. మంగపేట మండలంలోని మల్లూరు అత్తచెరువుకు గండిపడటంతో చెరువు పరిసర ప్రాంతాల్లో 40కిపైగా ఇళ్లు మునిగిపోయాయి.

మహబూబాబాద్ జిల్లాలోని మానేరువాగు ఉప్పొంగడంతో ఏకంగా 15 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఈ గ్రామాల నుంచి ప్రతీ నిత్యం 6వేల మందికిపైగా మానేరు వాగు మీదుగా ప్రయాణం చేస్తుంటారు. ఇప్పుడు ఇళ్లు దాటి బయటకు రాలేని పరిస్థితి ఈ గ్రామాల్లో నెలకొంది. ఇదిలా ఉంటే తెలంగాణలో ఇతర జిల్లాల పరిస్థితి కూడా దారుణంగా మారింది. కరీంనగర్ జిల్లా కేంద్రంలో రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. అత్యవసర సమయంలో కూడా అంబులెన్స్‌లు రోడ్లపై నడిపే పరిస్థితిలేదు. నగరంలోని రోడ్లపై నడవాలంటే మునిగేపోయేంతలా ఉంది. రోడ్ల ప్రక్కన ఉన్న ఇళ్లలోని సామాన్లు వరదలో కొట్టుకుపోయాయి.

వర్షాలు మరో మూడు రోజులు కొనసాగుతుండటంతో ఉత్తర ఈశాన్య జిల్లాలో ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు. ఆయా జిల్లాల ఇన్ ఛార్జ్ మంత్రులు ముంపు ప్రాంతాలలో పర్యటించి, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ములుగు జిల్లాలో పర్యటించిన మంత్రి సీతక్క, వాగులు పొంగుతున్న ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. భారీ వర్షాల ప్రభావం ఎక్కువగా ఉన్న జిల్లాలలో మంత్రులు పర్యటించి పరిస్థితి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ఇదిలా ఉంటే గూడురులోని భీమునిపాదం, భయ్యారంలోని జలధార జలపాతం వద్ద పర్యాటకులను ఆకట్టుకునేలా జలపాతం ఉప్పొంగడంతో సందడి వాతావరం నెలకొంది.

# ఓరుగల్లుకు సీఎం స్పెషల్ గిఫ్ట్..!

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ తర్వాత వరంగల్ ను అభివృద్ధి చేయడానికి ఫోకస్ చేస్తుంది. ఈ క్రమంలోనే అనేక కీలక నిర్ణయాలను తీసుకుంటుంది. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డిని కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు వరంగల్లో స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేయాలని, క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేయగా దానికి తెలంగాణ సీఎం సానుకూలంగా స్పందించారు.



**ఆగస్టు 15వ తేదీన స్పోర్ట్స్ స్కూల్ ప్రారంభం...**
వరంగల్ నగరంలో ఆగస్టు 15వ తేదీన స్పోర్ట్స్ స్కూల్ ప్రారంభించబడుతుంది అని తాజా పరిణామాలతో అర్థమవుతుంది. తెలంగాణ స్పోర్ట్స్ అండ్ యూత్ సర్వీసెస్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. వరంగల్లో స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేయడానికి కావలసిన తాత్కాలిక భవనం, ఇతర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

**జయేష్ రంజన్ సానుకూల స్పందన...**
ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజులు జయేష్ రంజన్ కు విన్నవించారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో స్పోర్ట్స్ స్కూల్, అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం గురించి చర్చించారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల వద్ద ఎన్హెచ్ 163కి అనుకుని ఉన్న 20 ఎకరాల ప్రభుత్వ భూమిని స్పోర్ట్స్ స్కూల్ కోసం కేటాయించడానికి ప్రభుత్వం హామీ ఇచ్చిందని పేర్కొన్నారు.

**స్పోర్ట్స్ స్కూల్ తో పాటు క్రికెట్ స్టేడియం...**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు కట్టుబడి ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్యేల అభ్యర్థనతో త్వరలోనే స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు జరుగుతుందన్నారు. ఇక క్రికెట్ స్టేడియం కోసం హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల దగ్గర 50 ఎకరాల స్థలం అనువుగా ఉంటుందని కూడా ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.

క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు, స్పోర్ట్స్ స్కూల్

**ఏర్పాటుకు కృతనిశ్చయం...**
వరంగల్ జిల్లా నుంచి చాలామంది అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర స్థాయి పేరెన్నిక గన్న క్రీడాకారులు ఉన్నారని, ఇది సీఎం దృష్టికి తీసుకు వెళ్లినట్టు కడియం శ్రీహరి తెలిపారు. క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు, స్పోర్ట్స్ స్కూల్ ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని, ఆగస్టు 15కు బహుమతిగా స్పోర్ట్స్ స్కూల్ ను ప్రారంభిస్తామని చెప్తున్నారు.

# మల్లారెడ్డి ఫ్యామిలీపై మరోసారి ఐటీ ఎటాక్..!

(మొదటి పేజీ తరువాయి)
మల్లారెడ్డికి చెందిన ఇళ్లు కాలేజీల్లో సోదాలు...
మల్లారెడ్డి యాజమాన్యంలోని మల్లారెడ్డి యూనివర్సిటీ, మల్లారెడ్డి మెడికల్ కాలేజ్, ఇంజనీరింగ్ కాలేజీలు , ఇతర విద్యాసంస్థల్లో కన్వీనర్ కోటా సీట్ల కేటాయింపులో అవకతవకలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి. విద్యార్థుల నుంచి అడ్మిషన్ల కోసం భారీ మొత్తంలో నగదు వసూలు చేసినట్లు ఫిర్యాదులు ఐటీ శాఖకు అందాయి. ఈ లావాదేవీలు ఆదాయపు పన్ను రికార్డులలో సరిగా నమోదు కాలేదని ఐటీ శాఖ గుర్తించింది. దీంతో కొంపల్లిలో మల్లారెడ్డి కుమారుడు చింతల భద్ర రెడ్డి ఇంటిపై ఐటీ శాఖ అధికారులు సోదాలు చేపట్టారు. ఈ సోదాలు భారీ నగదు లావాదేవీలకు సంబంధించిన గోప్య సమాచారం ఆధారంగా ప్రారంభమయ్యాయి. భద్ర రెడ్డి, అతని భార్య ప్రీతి రెడ్డితో సహా కుటుంబ సభ్యులను అధికారులు ప్రశ్నించారు. ఇటీవలి ఆన్‌లైన్ , నగదు లావాదేవీల వివరాలను సేకరించారు.

కన్వీనర్ కోటా సీట్లను భారీ మొత్తాలకు అమ్ముకున్నారన్న ఫిర్యాదులు...
హైదరాబాద్‌లోని కొంపల్లిలో భద్ర రెడ్డి నివాసంతో పాటు, సూరారంలోని మల్లారెడ్డి హాస్పిటల్స్ , మల్లారెడ్డి మెడికల్ కాలేజీలో కూడా సోదాలు నిర్వహిస్తున్నారు లెక్కల్లో లేని నగదును స్వాధీనం చేసుకుంది. సోదాల సమయంలో, అధికారులు సిబ్బంది మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకుని, ఇంటి లోపలే ఉండాలని సూచించారు. ఈ సోదాలు ఆర్థిక లావాదేవీలు, ముఖ్యంగా విద్యాసంస్థల ఫీజులు , సీట్ల కేటాయింపుకు సంబంధించిన రికార్డులను పరిశీలిస్తున్నారు.

2022లో సుదీర్ఘంగా సోదాలు నిర్వహించిన ఈడీ...
గతంలో కూడా మల్లారెడ్డి కుటుంబానికి చెందిన ఆస్తులపై ఐటీ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సోదాలు నిర్వహించింది. 2022 నవంబర్‌లో కూడా మల్లారెడ్డి మరియు ఆయన కుటుంబ సభ్యుల ఆస్తులపై ఐటీ శాఖ సోదాలు నిర్వహించింది. ఈ సోదాల్లో దాదాపు 8 కోట్ల



రూపాయల లెక్కల్లో లేని నగదు , బంగారం స్వాధీనం చేసుకున్నారు. అప్పట్లోవరుసగా నాలుగైదు రోజుల పాటు సోదాలు జరిగాయి. అప్పట్లో మల్లారెడ్డి ఈ ఆరోపణలను ఖండించారు. తమ విద్యాసంస్థలు, హాస్పిటల్స్, మరియు ఆస్తులకు సంబంధించిన అన్ని వివరాలను ఐటీ అధికారులకు అందజేసినట్లు చెప్పారు. అన్ని అనుమతులతో తమ సంస్థలను నడుపుతున్నామని అక్రమంగా ఎలాంటి వసూళ్లు చేయడం లేదన్నారు.

**ఐటీ దాడులు జరగలేదు...**
మాజీ మంత్రి మల్లారెడ్డి,అతని కుమారుడు భద్రా రెడ్డి,కోడలు ప్రీతి రెడ్డి ఇళ్లపై ఐటీ అధికారులు సోదాలు చేస్తున్నారని వచ్చిన వార్తలు అవాస్తవమని మల్లారెడ్డి విశ్వ విద్యా పీఠ్ వైస్ చైర్మన్ ప్రీతి రెడ్డి స్పష్టత ఇచ్చారు 2022 లో కాళోజీ రావు యూనివర్సిటీ పీజీ సీట్ల విషయంలో తమ కళాశాల పై వేసిన కేసు విషయంలో వరంగల్ పోలీసులు వచ్చి విచారణ లో భాగంగా నోటీస్ ఇచ్చారు అని తెలిపారు. పొద్దున 6 గంటలకు పోలీసులు రావడంతో అందరూ ఐటీ అధికారులు వచ్చినట్లు ప్రచారం జరిగిందని%ొ%ఈ విషయంలో తమ యూనివర్సిటీ లో అడ్మిషన్స్ అన్ని సక్రమంగా జరిగాయని%ొ%ఎప్పుడు కూడా విద్యార్థుల విషయంలో అవకతవకలు జరగకుండా చూడటంలో మల్లారెడ్డి యూనివర్సిటీ జాగ్రత్తలు తీసుకుంటుందని తెలిపారు.

## కేటీఆర్‌కి ముద్దు పెట్టబోయిన యువతి

(మొదటి పేజీ తరువాయి)
మాత్రం కేటీఆర్ కేక్ కట్ చేసిన తర్వాత విషెస్ చెప్పడానికి దగ్గరకు వెళ్లింది. ఆ తర్వాత కేటీఆర్ తో సెల్ఫీ తీసుకుంది. ఆ తర్వాత కేటీఆర్ ను ముద్దు పెట్టుకోవాలని ప్రయత్నించింది. కానీ ఆయన వద్దంటూ నెట్టేశారు. అందుకు సంబంధించిన కథనాలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. మరోవైపు కేటీఆర్ పుట్టినరోజు వేడుకల సందర్భంగా.. మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు సహాయం అందించారు. బోయిగూడలోని సెయింట్ ఫిలోమెనాస్ పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో.. విద్యార్థుల సౌకర్యార్థం 100 బెంచీలను ఇచ్చారు. అంతేకాక ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు చదువులో తొలి రెండు స్థానాల్లో ప్రతిభ కనబరిచిన 20 మంది స్టూడెంట్స్ కు సైకిళ్లను గిఫ్ట్ గా ఇచ్చారు. మరోవైపు తన పుట్టిన రోజు సందర్భంగా కేటీఆర్ తండ్రి కేసీఆర్ ను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. భార్య శైలిమ, పుత్రుడు హిమాన్షుతో కలిసి ఎర్రవల్లి నివాసానికి ఆయన వెళ్లారు. ఈ సందర్భంగా కుమారుడిని ఆశీర్వదించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు కేసీఆర్.

## సౌమ్య విద్యామందిర్ లో గోరింటాకు వేడుకలు



**చిట్యాల, విశాలభారతి:**
ఆషాడ మాసం ముగింపు సందర్భంగా చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ పాఠశాలలో గురువారం గోరింటాకు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయినీలు, విద్యార్థినీలు గౌరీదేవి పూజతో పాటు మైదాకు చెట్టు, రోలుకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. సహజసిద్ధమైన గోరింటాకు ఆకులను రోట్లో వేసి మెత్తగా నూరి పాటలు పాడుతూ ఒకరి చేతులకు మరొకరు విభిన్న ఆకృతులలో గోరింటాకును అలంకరించుకొని సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్ మాట్లాడుతూ గౌరీదేవికి ప్రీతిపాత్రమైన గోరింటాకును ఈ నెలలో ఒక్కసారైనా పెట్టుకోవడం సనాతన ధర్మంలో ఆచారంగా వస్తుందన్నారు. గోరింటాకు చేతులకు అలంకరించుకుంటే అందంగా కనిపించడంతో పాటు ఆరోగ్యంగా కూడా ఉంటామని చెప్పారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల మధ్య అనుబంధం మరింత పెరుగుతుందని తెలిపారు. గోరింటాకు విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొడిగె రాణి,రుద్రారపు లావణ్య, ఈరమల్ల లూసిక, బెల్లంకొండ రాజేశ్వరి,సూరోజు హర్షిణి, మునుకుంట్ల వేణు, కోనేటి యాదగిరి, పొలిమేర మంజుల, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన మధుయాష్కీ గౌడ్.



**ఎల్బి నగర్, విశాలభారతి:**
సీఎం రిలీఫ్ ఫండ్ పొందడం ద్వారా ఎంతోమంది పేదలు ఆర్థికంగా ఉపశమనం పొందగలుగుతున్నారని, ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న సామాన్యులకు వైద్యభారం తగ్గుతుందని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ పేర్కొన్నారు. మన్సూరాబాద్ డివిజన్ కు చెందిన చెన్నూరి ప్రియాంక అనారోగ్యంతో ఇటీవల ఆసుపత్రిలో చికిత్స పొందారు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా మధుయాష్కీ గౌడ్ ని సంప్రదించారు. స్పందించిన ఆయన రూ. 60వేల సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించారు. సదరు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును హయత్ నగర్ లోని పార్టీ కార్యాలయంలో ఈ రోజు ప్రియాంక కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ పేదల పక్షమేనని వారి సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఎంతోమంది సీఎం రిలీఫ్ ఫండ్ పొందడం ద్వారా ఆర్థిక ఉపశమనం పొందగలుగుతున్నారని పేర్కొన్నారు.



## వికలాంగుల చేయూత పెన్షన్ దారుల సమావేశం

**దేవరుప్పుల, విశాలభారతి:**
మండలం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు విహెచ్ పిఎస్ ఎమ్ఆర్ పిఎస్ పెన్షన్ దారుల సంయుక్త సమావేశం గ్రామాల వారీగా ఈరోజు సింగరాజుపల్లి గ్రామంలోఎమ్ఆర్ పిఎస్ సీనియర్ నేత కొంగరి రాములు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విఎచ్ పిఎస్ జిల్లా అధ్యక్షులు గడ్డం సోమరాజు పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రకటించిన విధంగా వికలాంగులకు 6000లు మరియు వృద్ధులకు వితంతులకు 4000లు చేయూత పెన్షన్ పెంచాలని, మరియు ఈ నెల 29న జనగామ జిల్లా కేంద్రంలో జూబ్లీ గార్డెన్ లో జరిగే వికలాంగుల చేయుత పెన్షన్ దారుల జిల్లా సన్నాహక సదస్సును విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో విహెచ్ పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ స్వామి, చింతల ఉప్పలయ్య, మేడ మల్లేష్, అనిల్ యాదవ్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## దహన సంస్కరణలకు ఆర్థికసాయం



**వాజేడు, విశాలభారతి:**
ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని పేరూరు గ్రామానికి చెందిన తోటపల్లి వేణు( 20) పిడుగుపాటుకు గురై బుధవారం మృతి చెందాడు వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ ఆధ్వర్యంలో పరామర్శించడం జరిగింది. దాన సంస్కరణల నిమిత్తం ఐదువేల రూపాయలు అందించడమే గాక ప్రభుత్వ నుండి వచ్చే అన్ని అవకాశాలను అందించేందుకు తమ వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. అదేవిధంగా మృతి చెందిన వేణు తల్లిదండ్రులతో భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుతో ఫోన్లో మాట్లాడుపించడం జరిగింది. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, మృతి చెందిన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ తమ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాజేడు నాగారం మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ వాజేడు మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గౌరారపు కోటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు


## కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు

**చౌటుప్పల్, విశాలభారతి:**
పట్టణ కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ మండల,పట్టణ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్, బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రివర్యులు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతల దామోదర్ రెడ్డి,డిఆర్టిఓ జిల్లా అధ్యక్షుడు ఢిల్లీ మాధవరెడ్డి,మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు చిన్న బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

**దేవరుప్పులలో...**
బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి,సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ జన్మదిన వేడుకలను దేవరుప్పుల మండలకేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దేవరుప్పుల మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ ఆద్వర్యంలో కేకును కోసి ఘనంగా జన్మదిన వేడుకలను జరుపుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు,అభిమానులు,కార్యకర్తలు పాల్గొన్నారు.







# చిరుత పులి కలకలం

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
చిరుత పులి కనిపించింది. గురువారం ఉదయం నార్సింగి మున్సిపల్ వ్యాస్ నగర్ గ్రే హౌండ్స్ దగ్గర ఓ రోడ్డు దాటుతుండగా ఫారెస్ట్ అధికారులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల్లో దృశ్యాలు నమోదయ్యాయి. మరోసారి గురువారం చీకటి పడుతుండగా మంచిరేవుల ఈఐపీఎల్ రేవరేజ్ విల్లాస్ పక్కన రిలయన్స్ కు కేటాయించిన 100 ఎకరాల భూమిలోని ఓ కొండపై కనిపించినట్లు స్థానికులు తెలియజేశారు. విల్లా నంబర్ 51 లో నివాసం ఉంటున్న వారు టెర్రస్ పైనుంచి కొండపై ఉన్న చిరుత పులి దృశ్యాలను చిత్రీకరించారు. ఫారెస్టు అధికారులు సత్వరమే చిరుతను బంధించాల్సిన ఉందని విజ్ఞప్తి చేస్తున్నారు. చిరుత పులిని బంధించేందుకు ఫారెస్ట్ అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. 8 సీసీ కెమెరాలతో పాటు రెండు బోన్లను ఏర్పాటు చేశారు.



# కురవిలో బీజేపీ ఎన్నికల కార్యశాల

**కురవి, విశాలభారతి:**
మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికలపై మండల స్థాయిలో కార్యశాల నిర్వహించారు. మండల అధ్యక్షుడు భూక్యా కిషన్ అధ్యక్షతన సమావేశం ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, ప్రభారి శ్యాంసుందర్ శర్మ పాల్గొని మాట్లాడుతూ బీజేపీకి బూత్ స్థాయిలో బలం పెరగాలంటే ప్రతి కార్యకర్త బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎన్నికల కమిటీ కన్వీనర్ శ్రీరామోజు నాగరాజు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడి రామకృష్ణ, బూత్ అధ్యక్షులు జిన్నె నరేందర్, ప్రభాకర్, సతీష్, బానోత్ వెంకన్న, రావూరి వెంకన్న, జి. సుమన్, జయప్రకాష్, సరిత, శీను, బద్రు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల నూతన కమిటీ ప్రకటించారు. ప్రధాన కార్యదర్శులుగా జిన్నె కృష్ణ, కొనతం వెంకటేష్, ఉపాధ్యక్షులుగా బొమ్మగాని నారాయణ, మాలోత్ వెంకన్న, కోశాధికారిగా కోదుమూరి వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. పార్టీ బలోపేతానికి నూతన కమిటీ సమష్టిగా కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు.



# సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**కురవి, విశాలభారతి:**
ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మొదటి దశ పోరాటం కార్యక్రమంలో భాగంగా ఈరోజు స్థానిక కురవి మండల తహసీల్దార్ కి వినతి పత్రం సమర్పించడం అయినది. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు గుండ్ల విజయ్ కుమార్, షేక్ యాకూబ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకుండా జాప్యం చేస్తుందన్నారు. పీఆర్సీ నివేదికను వెలువరించి జూలై 2023 నుండి అమలయ్యేలా వెంటనే ప్రకటించాలని, ఉపాధ్యాయ, ఉద్యోగుల బదిలీల పదోన్నతుల షెడ్యూల్ ప్రకటించాలని, అన్ని రకాల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని, జీవో నెంబర్ 25 సవరించాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ రద్దు చేయాలని, పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలని, సమగ్ర శిక్ష ఉద్యోగులకు సమ్మె కాలపు జీతాన్ని చెల్లించాలని, కేజీబీవీ, సమగ్ర శిక్ష ఉద్యోగులకు బేసిక్ పే అమలు చేయాలని, మోడల్ స్కూల్ గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, ప్రాథమిక పాఠశాలలకు హెడ్మాస్టర్ పోస్టులను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు ఓదెల శివకుమార్, మంజుల, దైద వెంకటేశ్వర్లు, రవీందర్ వెంపటి విజయరాజ్ గుగులోత్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



# వరద ముప్పు ప్రాంతాల్లో పర్యటించిన కళ్లెం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
గురువారం సాయంత్రం భారీ వర్షం కారణంగా హయత్ నగర్ డివిజన్ లోని ఆటో సాయి నగర్ లో వరద నీరు రోడ్ల పై నిలిచి వాహనదారులకు, కాలనీవాసులకు ప్రమాదకరంగా మారిందని సమాచారం రావడంతో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి వెంటనే సంబంధిత హైడ్రా సిబ్బందితో కలసి వారే స్వయంగా వరద నీరు దిగువకు వెళ్లే విధంగా సహాయక చర్యలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్బంగా వారు వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితిలో ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరని వారు తెలిపారు. డిఆర్ఎఫ్ కంట్రోల్ రూమ్ - 90001 13667, హైడ్రా -7702078739, కరెంట్ ఆఫీస్ హయత్ నగర్ సెక్షన్ - 8712472353, భాగ్యలత సెక్షన్ - 8712472354, సివరేజ్ సూపెర్వైసోర్ - 79894 63445, స్థానిక హయత్ నగర్ కార్పొరేటర్ కార్యాలయం-7674031973 కు సంప్రదించాలని కోరారు.

# రోడ్డు సమస్యలపై వినతిపత్రం అందజేత



**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**
పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాయిగూడెం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి గుంతల మయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని భారత జనతా పార్టీ నాయకులు పిల్లి శ్రీనివాస్ యాదవ్ తో పాటు గ్రామ ప్రజలు మున్సిపల్ కమిషనర్ ను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి పార్టీ నాయకులు పిల్లి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. తిమ్మాయి గూడెం గ్రామంలో బోనాల పండుగ ఉన్నందున గ్రామంలో రోడ్లన్నీ ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా గుంతలమయం మరయని రోడ్లను మరమ్మతులు పూర్తి చేయాలని లేదా తాత్కాలింగ సరిచేయడం అత్యవసరంగా మారిందని విజ్ఞప్తి చేశారు, ఈ రోడ్ల వల్ల గ్రామ ప్రజలతో పాటు పండలకు విచ్చేసే బంధుమిత్రులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు కట్టా సాయి కిరణ్ గౌడ్, బుర్ర స్వామి గౌడ్, దేవరు గారి మల్లేష్ యాదవ్, హరికృష్ణ, తిమ్మాయిగూడెం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చెన్నగౌని రవీందర్ గౌడ్ కు బోనాల ఆహ్వానం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మధు యాష్కి గౌడ్ ని హయత్ నగర్ లోని తన క్యాంపు కార్యాలయంలో ఎల్బీనగర్ నియోజకవర్గం హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు చెన్నగౌని రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో వివిధ కాలనీల అధ్యక్షులు, కాలనీ వాసుల తో మర్యాదపూర్వకంగా కలిసి ఈనెల 27న జరిగే బోనాల ఉత్సవాలకు హాజరుకావాలని ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నగౌని రవీందర్ గౌడ్ వివిధ కాలనీల అధ్యక్షులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు









**మునుగోడు, విశాలభారతి:**
బి ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు మండల కేంద్రం లో అంబేద్కర్ సెంటర్లో గురువారం ఘనంగా జరిగాయి బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మందుల సత్యం ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సంయుక్త కార్యదర్శి మదనబోయిన పరమేష్ బిఆర్ఎస్ నాయకులు మేడి చంద్రస్వామి ఈద శరత్ బాబు జంగిలి సాంబయ్య ఎల్లంకి యాదగిరి దోటి కరుణాకర్ ఐతరాజు పర్వతం పూల వెంకన్న ఎడవెల్లి సురేష్ డోకూరు శ్రీనివాస్ రెడ్డి కొమ్ము మల్లేష్ పందుల సురేష్ బండారు శ్రీనివాస్ వరిజాల రాంబాబు వనం శంకర్ బోయపర్తి సైదులు నందిపాటి వెంకన్న స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులుపాల్గొన్నారు.

**చిట్యాలలో...**
మాజీ మంత్రివర్యులు బిఆర్ యస్ పార్టీ కార్యనిర్వాహణ అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో నకిరేకల్ సువర్ణ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరంలో బిఆర్ యస్ పార్టీ చిట్యాల మండల యువజన సంగం అధ్యక్షులు తుమ్మల నాగరాజు రెడ్డి రక్తదానం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి తదనంతరం వారు మాట్లాడుతూ రక్తదానం చేయండి, ప్రాణ దాతలవ్వండి యువత ప్రతి ఒక్కరు సంవత్సరానికి ఒక్కసారైన రక్తం ఇచ్చి ప్రమాదంలో వున్నవారికి ప్రాణ దాతలవ్వండి అని ఈ సందర్భంగా అయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి దేవరపల్లి సత్తిరెడ్డి, మాజీ సర్పంచ్ ఈసం బాబు, గ్రామ శాఖ అధ్యక్షులు అరూరి శ్రీశైలం, పంతంగి మదనాచారి, ఉప సర్పంచ్ బాతరాజు రవీందర్, మండల కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కొమురెల్లి మోహన్ రెడ్డి, మండల అధికార ప్రతినిధి యాకారి నరేందర్, నరసింహ, యూత్ అధ్యక్షులు పంది మణికంఠ, దేవిరెడ్డి సందీప్ రెడ్డి, కూరాకుల విజయ్, మహేందర్ రెడ్డి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఉప్పల్‌లో...**
బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రివర్యులు, సిరిసిల్ల ఎమ్మెల్యే శ్రీ కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు వేడుకలు మల్లాపూర్ డివిజన్ వార్డ్ కార్యాలయం వద్ద కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇట్టి పుట్టినరోజు వేడుకలకు ముఖ్య అతిధులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విచ్చేసి కార్పొరేటర్ తో కలిసి కేకును కట్ చేశారు. అనంతరం డా. బి ఆర్ అంబెడ్కర్ భవన్లో కేటీఆర్ పుట్టినరోజు జ్ఞాపకంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో స్థానిక స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మేడిపల్లిలో...**
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.

**బోడుప్పల్‌లో...**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ జెడ్పీటీసీ ,బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు. పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన పార్టీ జనరల్ సెక్రటరీ మీసాల కృష్ణా పాల్గొన మాజీ మేయర్ సామల బుచ్చి రెడ్డి పార్టీ నాయకులు కొత్త చెక్రపాణి గౌడ్ కాటేపల్లీ రాంచందర్ రెడ్డి కొత్త రవి గౌడ్ బండారం శ్రీధర్ గౌడ్ నాగేశ్వర్ గౌడ్ కే నర్సింహా శ్రీహరి గౌడ్ ఉప్పరి విజయ్ కాటం రాజి రెడ్డి బొమ్మకు విశ్వనాద్ చంటి శ్రీను ధర్మ నాయక్ పవన్ శత్రుఘ్నునా సురేందర్ రెడ్డి నార్సింగి నాయక్ దీటి ఘణేష్ బింగి శ్రీకాంత్ కృష్ణా మనోహర్ రెడ్డి వినయ్ ప్రవీణ్ పార్టీ నాయకులు యువజన నాయకుకు డివిజన్ ఇంచార్జులు డివిజన్ ప్రసిడెంట్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏకలవ్య మోడల్ గురుకులాల్లో సమస్యలు పరిష్కరించాలి



**డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు కేలోత్ సాయికుమార్, గుగులోత్ సూర్య ప్రకాష్ లు డిమాండ్**

**మహబూబాబాద్, విశాలభారతి:**
జిల్లాలోని ఐదు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య జిల్లా కమిటీ నేతలు కోరారు. ఈ మేరకు వారు మహబూబాబాద్ ఆర్సి ఓ రత్నకుమారి కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంగం రాష్ట్ర నాయకులు సాయికుమార్ కేలోత్, సూర్యప్రకాశ్ మాట్లాడుతూ %-% "జిల్లా వ్యాప్తంగా ఎమ్ఆర్ఎస్ గురుకులాలకు సొంత భవనాలు లేవు. విద్యార్థులు తగిన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించింది. ప్రస్తుత ప్రభుత్వం స్పందించాలి" అని పేర్కొన్నారు. మహబూబాబాద్ నగరంలో నడుస్తున్న గూడూరు గురుకులం తగిన గదులు లేక విద్యార్థులు తలదాచుకోలేని పరిస్థితిలో ఉన్నారని, ఎన్ని వినతులు ఇచ్చినా అధికారులు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆఫీసుకు వెళ్లిన విద్యార్థి సంఘ నాయకులను బెదిరించారని, ఆర్సి ఓతో వాగ్వాదం జరిగింది. పోలీసులు జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. నార్త్ స్టేట్ టీచర్లు హిందీలో మాత్రమే బోధిస్తుండటం వల్ల విద్యార్థులకు అర్థం కావడం లేదని, తగిన విధంగా బోధించే విధ్యాకారులు నియమించాలని డిమాండ్ చేశారు. నామాలపాడు గురుకుల ఘటనపై విచారణ జరిపి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# మొక్కలు నాటిన హరిత సేన అధ్యక్షురాలు



**కీసర, విశాలభారతి:**
కలవకుంట్ల కేటీఆర్ జన్మదినం పురస్కరించుకొని కీసరలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేన మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు నాయకపు మాధురి వెంకటేష్ కీసర పెద్దమ్మ చెరువు దగ్గర మొక్కలు నాటారు. ఈ సంధర్భంగా నాయకపు మాధురి వెంకటేష్ మాట్లాడుతూ మాజీ మంత్రి బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల కేటీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో కేసీఆర్ ముఖ్యమంత్రి ఉన్నప్పుడు హరిత హారం కార్యక్రమంలో భాగంగా ఈ సమయంలో మొక్కలు నాటే కార్యక్రమాలు జోరుగా ఉండేది అని గుర్తు చేశారు. రాజ సభ సభ్యుడు జోగినిపల్లి సంతోష్ కుమార్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా ఈ హరిత సేన పుట్టుకొంచి అని అన్నారు. ప్రతి ఒక్కరు తమ తమ ప్లాట్ లోని కాలి స్థలంలో లేదా వరండాలో మొక్కలు నాటాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో కీసర మండలం సహకార సంఘం చైర్మన్ రామిడీ ప్రభాకర్ రెడ్డి, కీసర గుట్ట మాజీ ట్రస్టు సభ్యుడు గుర్రం మల్లారెడ్డి, రాగుల రమేష్ ముదిరాజ్, మీడియా అధ్యక్షుడు గోరెంటి ప్రవీణ్ కుమార్, బి ఆర్ ఎస్ నాయకులు శీలం మల్లేష్, చినింగని బాల్ రాజు, రాగుల గణేశ్, తుడం శ్రీనివాస్, మెట్టు సతీష్, సుమన్ (బన్నీ), మిట్టపల్లి రాఘవేంద్ర, రెడ్డబోయిన మహేష్, చెట్టి మధు, పండుగ రాజలింగం, బాండ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మునక మాకు మున్నేరు జలాలు మీకా?

- మున్నేరు జలాల తరలింపుతో ముల్లుకుపోయిన మునక ప్రాంతాల ఆశలు
- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య



**బయ్యారం, విశాలభారతి:**
మున్నేరు జలాలను పాలేరు జలాశయానికి తరలించాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం వల్ల భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల ఏజన్సీ ప్రాంతాల ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు. వట్టేరు, బయ్యారం అలిగేరు నదుల సమాహారంగా ఏర్పడిన మున్నేరు వాగు పై ముల్కనూరు సమీపంలో మున్నేరు ప్రాజెక్టు నిర్మాణం జరిగితే, ఆరు మండలాలకు సాగునీటి కలలూ, తాగునీటి కొరతలూ తీరుతాయన్న ఆశలు ప్రజల్లో పుట్టాయి. 2009లో వైయస్ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో 131.67 కోట్లతో మంజూరైన ఈ ప్రాజెక్టు, ఆయన మృతి తర్వాత శాశ్వతంగా అర్ధాంతరమైంది. తర్వాత వచ్చిన ప్రభుత్వాలు ఈ ప్రాజెక్టును పట్టించుకోకుండా గోదావరి పై తీసుకొచ్చిన సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో మునక మండలాల అవసరాలే ప్రథమ ధ్యేయంగా చూపించాయి. కానీ ప్రాజెక్టు రూపకల్పనలో చేసిన మోసాలు, డిజైన్ మార్పులు, ఆయకట్టు స్థిరీకరణ పేరిట ఖమ్మం జిల్లాకు చెందిన పాలేరు జలాశయానికి నీళ్లు మళ్లించడం వల్ల మునక ప్రాంతాల ప్రజలు మరోసారి ద్రోహానికి గురయ్యారు. సీతారామ ప్రాజెక్టు పథకంలో మొదటగా చెప్పిన బయ్యారం, గార్ల చెరువులకు నీళ్లు ఇవ్వకుండానే, కృష్ణా నదిపై ఉన్న పాలేరు చెరువుకు గోదావరి జలాలు తరలించటం ప్రారంభించారు. ఇప్పుడు కొత్తగా మున్నేరు ప్రాజెక్టుకు మంజూరైన రూ.162.54 కోట్లను సైతం పాలేరు కనాల్‌కు మళ్ళించేందుకు ఉపయోగిస్తామని ప్రకటించటం, అసలు ప్రాజెక్టు లక్ష్యానికి విరుద్ధంగా ఉన్న చర్య. వందేళ్ల చరిత్ర ఉన్న పాలేరు చెరువు ఇప్పటికే నాగార్జునసాగర్ ద్వారా నీటిని పొందుతోంది. అలాంటిది మున్నేరు నీళ్లను కూడా అదే ప్రాంతానికి తరలించడమంటే, అసలు పరివాహక ప్రాంత అవసరాలను పక్కనపెట్టి రాజకీయ ప్రయోజనాల కోసం నీటి దోపిడీకి పాల్పడడమే. ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు తమ నియోజకవర్గాలకు నీళ్లు మళ్లించేందుకు చేస్తున్న ఈ ప్రయత్నం ప్రజాప్రతినిధుల బాధ్యతా హీనతకు ప్రతీకగా నిలుస్తోంది. ఈ పరిస్థితుల్లో మునక ప్రాంత ప్రజలు మునిగిపోకుండా, తమ హక్కుల కోసం గళమెత్తాల్సిన సమయం ఇది. మున్నేరు జలాలు ముమ్మాటికీ పరివాహక ప్రాంత ప్రజలవే. వారి అవసరాలు తీరిన తర్వాతే ఇతర ప్రాంతాలకు జలాలను తరలించాల్సిందే. మున్నేరు జలాల తరలింపును అడ్డుకోవడమే కాదు, మునక ప్రాంతాల ప్రాజెక్టును అసలు లక్ష్యంగా నిర్మించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. 'మున్నేరు జల రక్షణ కమిటీ' ఆధ్వర్యంలో ప్రజలు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం అత్యవసరం.

# ఆలయాల వద్ద ఏర్పాట్లను పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
హయత్ నగర్ డివిజన్లోని బోనాల పండగ సందర్భంగా స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, పెద్దమ్మ దేవాలయం, కట్ట మైసమ్మ దేవాలయం వద్ద ఏర్పాట్లను పరిశీలించారు, ఈ సందర్భంగా వారు ఆలయాల వద్దకు విచ్చేస్తే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా ఆలయ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత శానిటేషన్ జవాన్ రామచందర్ కి తెలపడం జరిగింది. కార్యక్రమంలో ఆలయాల కమిటీ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ని కలిసిన రామ్ రెడ్డి



**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర మాజీ ఐటి శాఖ మంత్రివర్యులు టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా నంది నగర్ లోని వారి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం సీనియర్ నాయకులు రామ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత మనదే
- గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి వెల్లడి



**పెద్ద అంబర్ పేట్,విశాలభారతి:** గురువారం బాటసింగారం పండ్ల మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన పాలకవర్గం ఆధ్వర్యంలో సాధారణ సమావేశంలో పాలకవర్గం సభ్యులు,అధికారులు పాల్గొన్నారు,ఈ సందర్భంగా చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని,వచ్చే రైతులకు,వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. బత్తాయి, డ్రాగన్, ఆపిల్ సీజన్ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారం,మామిడి సీజన్ నం అధిగమించామని,ఎన్నడూ లేనివిధంగా దాదాపు ఇప్పటికీ 1,51,000 మెట్రిక్ టన్నుల మామిడి ఈ ఏడాది మార్కెట్ కి వచ్చిందని,గత ఏడాది కంటే ఈ సారి 40 వేల మెట్రిక్ టన్నులు అధికంగా వచ్చిందని అన్నారు.గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ రైతుల కోసమే రైతు సంక్షేమం కోసం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి ఎల్.శ్రీనివాస్,వైస్ చైర్మన్ సి హెచ్,భాస్కర చారి,అంజయ్య,మధుసూదన్ రావు, నవరాజ్, జైపాల్ రెడ్డి, లక్ష్మి,రఘుపతి రెడ్డి,గణేష్ నాయక్,నర్సింహ,మచ్చేందర్ రెడ్డి,వెంకటేశ్వర్లు గుప్తా,ఇబ్రహీం తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా గూడూరు బాలవర్ధన్ రెడ్డి



**చౌటుప్పల్, విశాలభారతి:** మండలంలోని పెద్దకొండూరు గ్రామంలో ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్త సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పెద్ద కొండూరు కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆ గ్రామ శాఖ అధ్యక్షునిగా గూడూరు బాలవర్ధన్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్,మాజీ ఎంపీటీసీ బద్దం కొండల్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ బద్దం పాన్ రెడ్డి,మండల ప్రచార కార్యదర్శి నరసింహారెడ్డి,కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి,బద్దం భూపాల్ రెడ్డి, నారాయణరెడ్డి,వాకిటి రాజేందర్ రెడ్డి, గూడూరు నవీన్ రెడ్డి,బద్దం ప్రవీణ్ రెడ్డి వాకిటి వెంకట్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తారామతి పేట గ్రామ మాజీ సర్పంచ్ మాతృవియోగం



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** రంగారెడ్డి జిల్లా తారామతి పేట గ్రామ మాజీ సర్పంచ్ మూల మహేష్ గౌడ్ తల్లి మూల రాజమణి(70) అనారోగ్యంతో తుది శ్వాస విడిచారు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో తారామతిపేట తన స్వగృహంలో గురువారం కన్నుమూశారు. ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి వారి ఆత్మకు శాంతి కలగాలని వివిధ పార్టీల నాయకులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. శోకషత్తులైన కుటుంబ సభ్యులకు మనోధార్యాన్ని చెబుతూ పలువురు నాయకులు ఓదార్చారు. అబ్దుల్లాపూర్ మెట్ మండల వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ యంపిటిసిలు, జడ్పీటీసీలు, పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు,ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ నాయకులు దండెం రామ్ రెడ్డి,పలువురు నాయకులు పాల్గొని వారి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# పేదల జీవితాల్లో వెలుగు నింపుతున్న కొత్త రేషన్ కార్డులు

**ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్**



**కురవి, విశాలభారతి:** మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని ఓం ఫంక్షన్ హాల్లో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డోర్నకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-% "పేదల ఆకలి తీర్చే శాశ్వత పథకం ఇది. గతంలో ఎన్నో ప్రభుత్వాలు కనికరించని అంశాన్ని, కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దల బాధ్యతగా తీసుకుంది. నెలకు ఒక్కో వ్యక్తికి ఆరు కిలోల సన్నబియ్యం లభించడం దేశానికి మానవతా మార్గదర్శనం," అని అన్నారు. ఈ కార్యక్రమంలో కురవి ఎమ్మార్వో, ఎంపీడీవో, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆర్. రవికుమార్ పాల్గొని లబ్దిదారులకు క్రమంగా రేషన్ కార్డులను అందించారు. "ఈ కార్డులు కేవలం ఆహార భద్రతకే కాకుండా, అనేక సంక్షేమ పథకాల ముడిసూదిగా పనిచేస్తాయి," అని ఎమ్మార్వో పేర్కొన్నారు. డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ – "ప్రజల పట్ల నిజమైన సేవా దృక్పథంతో పనిచేస్తున్న అధికారులకు నా అభినందనలు. కార్యకర్తలు ప్రజల మద్దతు మరింత పెంచేందుకు ప్రతి ఇంటికి ప్రభుత్వ విజ్ఞతను తెలియజేయాలి," అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కార్యకర్తలు, గ్రామ సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో లబ్దిదారులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నిక బరిలో బీజేపీ



**తొర్రూరు, విశాలభారతి:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అన్ని స్థానాల్లో పోటీ చేస్తుంది అని, బీజేపీ విజయం కోసం కార్యకర్తలు విస్తృత ప్రచారం చేయాలని, కష్టపడి పని చేసి విజయం కోసం క్రృషి చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. తొర్రూరు మండల కేంద్రము లో స్థానిక కిరాణా మర్చంట్స్ ఫంక్షన్ లో బీజేపీ తొర్రూరు రూరల్ మండల అధ్యక్షుడు గట్టు రాంబాబు సభాధ్యక్షతన ఏర్పాటు చేసిన స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ%శీ% సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై దిశా నిర్దేశం చేశారు.ఈసందర్భంగా లేగా రాం మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీ లకు నేరుగా నిధులు విడుదల చేసి గ్రామాల సమగ్రాభివృద్ధికి క్రృషి చేస్తున్నారు అని,నేడు గ్రామాల్లో జరిగే ప్రతీ అభివృద్ధి పనిలో కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యం ఉందని, నరేంద్ర మోడీ సహకారం తోనే పల్లెల్లో సీసీ రోడ్లు,వీధి లైట్లు, వైకుంఠ ధామాలు, ఇంటింటికీ మరుగుదొడ్లు, పేదలకు ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, ప్రతీ ఒక్కరికీ ఐదు కిలోల చొప్పున ఉచిత రేషన్ బియ్యం, ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా అందరికీ ఉచిత వైద్యం వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న విషయం ప్రజలందరికీ తెలుసునని, ప్రజలు బీజేపీ పార్టీ పట్ల సానుకూల దృక్పథం తో ఉన్నారని,పది సంవత్సరాలు ప్రజల సొమ్మును దోచుకొని దాచుకున్న టీఆర్ఎస్ కు, అలవి కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారం లో ఉన్న కాంగ్రెస్ పార్టీ లకు రాబోయే స్థానిక ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని,ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీలకు ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమని, నిత్యం గ్రామాల అభివృద్దే దేశాభివృద్ధి అంటూ అభివృద్ధి మంత్రం జపిస్తున్న నరేంద్ర మోడీ నాయకత్వంలో పనిచేస్తున్న బీజేపీ పార్టీ ని ఆదరించి ఆశీర్వదిస్తారని ధీమా వ్యక్తంచేశారు. ఈ సమావేశంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పల్లె కుమార్,నిమ్మల సంపత్, అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్,మండల ప్రధాన కార్యదర్శులు కొండా యాకన్న, భాస్కర్ నాయక్, జిల్లా నాయకులు బొచ్చు సురేష్,ఆర్.రాజ కుమార్,విష్ణువర్ధన్ చారి,కాగు నవీన్, శ్రీనివాస్ నాయక్,నూకల నవీన్,గుండా సురేష్, రవితేజ,సంతోష్, శివ,శ్రీకాంత్, విశాల్, సామంత్,భషీర్, సురేష్, సోమశేఖర్, శ్రీనివాస్, నవీన్, యాదగిరి, అశోక్ పాల్గొన్నారు.

## కల్లబొల్లి మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరు



**దేవరుప్పుల, విశాలభారతి:** మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నల్ల శ్రీరామ్,జిల్లా ప్రధాన కార్యదర్శి కాసారపు ధర్మారెడ్డి,ఓయూ జేఏసీ నాయకుడు డాక్టర్.నరేంద్ర పవార్ మాట్లాడుతూ వాన కొండయ్య శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి కోటి రూపాయల జీవో తీసుకొచ్చామని తెలువడానికి మీడియా సమావేశాన్ని నిర్వహించామని,ప్రజల కోరికమేరకు ఆలయ అభివృద్ధికి కోటి రూపాయలను మంజూరు చేయించింది మా ఎమ్ఎల్ఏ యశస్విని రెడ్డి అని,బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారు వాన కొండయ్య దేవాలయానికి కోటి అరవై లక్షల రూపాయలు మంజూరు చేయించింది కేవలం రోడ్డు నిర్మాణానికని, మేము తీసుకొచ్చిన జీవోను మళ్ళీ కొత్త జీవోగా తీసుకొచ్చారని చెప్పుకుంటున్న బిఆర్ఎస్ నాయకులను, మీ మోసపూరిత మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేరని అన్నారు.



## ఆగస్టు 2న అగ్రికల్చర్ వర్సిటీ స్నాతకోత్సవం

**రాజేంద్రనగర్, విశాలభారతి:** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం 55వ స్నాతకోత్సవం వచ్చే నెల 2న ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ డాక్టర్ జి ఈ సి హెచ్ విద్యాసాగర్ తెలిపారు. ఈ స్నాతకోత్సవంలో 519 మంది యూజి, పీజీ, పీహెచ్డీ విద్యార్థులు పట్టాలు అందుకోనున్నారని ప్రకటించారు. రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నిర్వహించనున్న ఈ 55వ స్నాతకోత్సవంలా భారత వ్యవసాయ పరిశోధన మండలి డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎం ఎల్ జాట్ ముఖ్యఅతిథిగా పాల్గొని స్నాతకోత్సవ ప్రసంగం చేయనున్నారని రిజిస్ట్రార్ వివరించారు. రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయ కులపతి శ్రీ జిష్ణుదేవ్ వర్మ అధ్యక్షతన ఈ స్నాతకోత్సవం జరగనుందని వివరించారు. ఈ 55వ స్నాతకోత్సవంలో 322 మంది మహిళలు, 197 మంది పురుషులు పట్టాలు అందుకోనున్నారని వారిలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన 9 మంది, పి జి, పి హెచ్ డి విద్యార్థులకు బంగారు పతకాలు అందజేయ నున్నామన్నారు. అలాగే ఇద్దరు పీజీ, పీహెచ్డీ విద్యార్థులకు 25 వేల రూపాయల చొప్పున నగదు బహుమతిని అందజేస్తారు. వీరితోపాటు 20 మంది అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు కూడా బంగారు పతకాలను ఈ 55వ స్నాతకోత్సవంలో అందజేయనున్నామని రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ తెలిపారు. స్నాతకోత్సవానికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు స్నాతకోత్సవంలో పాటించవలసిన సూచనలు, అడ్మిట్ కార్డు, డ్రెస్ కోడ్ వివరాలను విశ్వవిద్యాలయం వెబ్ సైట్ www.pjtau.edu.in లో చూడవచ్చని రిజిస్ట్రార్ వివరించారు.



## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి- కళ్లెం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** నగరంలో గతా రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా పడుతున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి తెలుపుతూ డివిజన్లోని కమలానగర్ లో ఉన్నటువంటి వరద నిట్టి కాలువ, భూగర్భ డ్రైనేజ్ మాన్ హోల్స్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నగరంలో మరో రెండు మూడు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలపడంతో జీ హెచ్ యంసి, హైడ్రా, జలమండలి అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రోడ్లపై ఎక్కడ కూడా వర్షపు నీరు నిలవకుండా భూగర్భ డ్రైనేజ్, వరద నిట్టి కాలువ మాన్ హోల్స్ వద్ద చెత్త చెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగించాలని వారు సూచించారు. అదేవిధంగా ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఇళ్లలో నుంచి బయటకు రాకూడదని, ముఖ్యంగా విద్యుత్ స్తంభాలు,భూగర్భ డ్రైనేజ్, వరద నిట్టి కాలువ మాన్ హోల్స్ వద్దకు వెళ్లకూడదని నవ జీవన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో జలమండలి మేనేజర్ వాహిని , వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్, డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్,బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎర్రవెలి సత్యనారాయణ, కమలానగర్ కాలనీ అధ్యక్షులు టీవీ రావు, ప్రధాన కార్యదర్శి సుబ్బా రావు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ నూతన కార్యవర్గన్ని ఎన్నుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా మారం సందీప్,రంగారెడ్డి జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులుగా పి.రాజు గౌడ్, కార్యదర్శిగా పాలోజు త్వష్ట చారి, సంయుక్త కార్యదర్శిగా సిరసవాడ కొండయ్య ను నియమించినట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం తెలిపారు. ఈ మేరకు గురువారం వారికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం–2005ను ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఆర్టిఐ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలు కోరిన సమాచారాన్ని 30 రోజుల్లో ఇవ్వాలన్నారు. వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగినప్పుడు, ప్రాణహాని ఉన్నప్పుడు కేవలం 48 గంటలలో సమాచారం అధికారులు ఇవ్వాలన్నారు. సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం అని ప్రజలతోపాటు అధికారులు కూడా ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపీనాథ్ కట్టెకోల, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి గుండు శ్రీనివాస రావు, సురేందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**మేడిపల్లి, విశాలభారతి:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో ఆర్యవైశ్య సంఘం సభ్యులు అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెన్సర్ బోర్డు మెంబర్, తెలంగాణ ఆర్య వైశ్య మహాసభ సెక్రటరీ, స్టేట్ బీజేపీ సీనియర్ లీడర్ మొగుళ్లపల్లి ఉపేందర్ గుప్త పాల్గొని అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆర్య వైష్యులకు కు ఎల్లవేళలా అండగా ఉంటానని, ఆర్య వైష్యులలో ఇరు కుటుంబాలకు నచ్చి పెండ్లి చేయలేని వారు ఉంటే అన్ని ఖర్చులు భరించి పెండ్లి జరిపిస్తానని అన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడ ఈస్ట్ డివిజన్ బీజేపీ సెక్రటరీ గా ఎన్నికైన నంగునూరి చంద్రశేఖర్ ను ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమం లో అమావాస్య అన్నప్రాసద కమిటీ చైర్మన్ రాజరాజు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
vishalabharathi Telugu Daily
శుక్రవారం
25.07.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



























# శివ బాలాజీ నగర్ కాలనీలో ఘనంగా సీసీ కెమెరాల ప్రారంభోత్సవం

## ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏసిపి కాశిరెడ్డి

- ఒక్క సీసీ కెమెరా 100 మంది కానిస్టేబుల్ లతో సమానం-ఏసిపి
- సీసీ కెమెరాల ఏర్పాటు గేటెడ్ కమ్యూనిటీ లో ఉండడం కంటే పటిష్టమైన భద్రత -సిఐ నాగరాజు గౌడ్
- సమిష్టిగా ఉంటే ఏదైనా సాధించుకోగలుగుతాం-మాజీ వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ రెడ్డి
- కాలనీ వాసులకు పార్కు మరియు కమ్యూనిటీ హాల్ ఏర్పాటు కోసం అన్ని రకాలుగా కృషి చేస్తా-చామ విజయ శేఖర్ రెడ్డి
- సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం తోడుబాటునందించిన కాలనీవాసులు అందరికీ ధన్యవాదాలు-ప్రెసిడెంట్ రెడ్డి వీర్రాజు




**పెద్ద అంబర్పేట్-విశాల భారతి :** పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని కుంట్లూరు లో కలిగిన శివ బాలాజీ నగర్ కాలనీలో బుధవారం సాయంత్రం 8 గంటలకు సీసీ కెమెరాలు ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వనస్థలిపురం సర్కిల్ ఏసిపి కాశిరెడ్డి,హయత్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజుగౌడ్ మరియు పెద్ద అంబర్పేట్ మున్సిపల్ మాజీ వైస్ చైర్పర్సన్ చామ సంపూర్ణ విజయ్ శేఖర్ రెడ్డి విచ్చేశారు. ఈ కార్యక్రమం జ్యోతి ప్రజ్వలతో ప్రారంభమై రిబ్బన్ కటింగ్ తో కెమెరాలను ప్రారంభించారు అదేవిధంగా కాలనీవాసులు ఏర్పాటుచేసిన తేనెటీ విందు మరియు సన్మానం కార్యక్రమంలో పాల్గొని అనంతరం ముఖ్య అతిథులు ప్రసంగించారు.

**ఒక్క సీసీ కెమెరా 100 మంది కానిస్టేబుల్లతో సమానం - ఏసిపి**

ఏసీపి కాశిరెడ్డి మాట్లాడుతూ ఇప్పుడున్న సమాజంలో సీసీ కెమెరాలు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకొని ఉన్నాయని అదేవిధంగా మన రాష్ట్రంలో అత్యధికంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నామని ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో అన్ని మెట్రో నగరాల కంటే కూడా ఎక్కువ మొత్తంలో కెమెరాలు ఏర్పాటు చేసుకోగలిగామని గర్వంగా చెప్పారు, గుంటూరులోని ఈ శివ బాలాజీ నగర్ కాలనీలో కాలనీవాసులందరు కలిసి 32 కెమెరాలు దాదాపు రెండు లక్షల 50వేలతో ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషాన్ని ఇస్తుందని ఒక కెమెరా ఒక వందమంది కానిస్టేబుల్ లకు సమానమని తెలియజేస్తూ యాంత్రికంగా పనిచేసే కెమెరాలకు అలసట అనేది ఉండదని మనిషికి ఏదో ఒక సమయంలో అలసట నీరసం వస్తుంది కాబట్టి ఈ యాంత్రికంగా పనిచేసే కెమెరాలు మనకు సరైనటువంటి రక్షణ కల్పించడంలో మాకు ఎంతో తోడ్పాటును అందిస్తాయని తెలియజేశారు.

**సీసీ కెమెరాల ఏర్పాటు గేటెడ్ కమ్యూనిటీ లో ఉండడం కంటే పటిష్టమైన భద్రత - సిఐ నాగరాజు గౌడ్**

ఈ శుభ సాయంత్రం వేళ సీసీ కెమెరాలు ఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది, అదేవిధంగా ఈ కాలనీ సభ్యులకు నేను భద్రతా విషయంలో స్టేషన్కు పిలిచి మీకు కాలనీ వాసులందరికీ కలిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పడంతో వారందరూ ఏకమై ఈ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం నిజంగా గర్వకారణం, ఈ సీసీ కెమెరాలు నేరస్తులను పట్టించడంలో మాకు ఎంతో సహాయపడతాయని తెలియజేస్తూ ఒక గేటెడ్ కమ్యూనిటీలో మనకు గోడ మాత్రమే రక్షణగా ఉంటుంది కానీ ఇలాంటి కాలనీలలో ఏర్పాటు చేసుకునే సీసీ కెమెరాలు ఎంతో పటిష్టమైన భద్రతనిస్తాయని సీఐ నాగరాజు గౌడ్ తెలియజేశారు.

**సమిష్టిగా ఉంటే ఏదైనా సాధించుకోగలుగుతాం - మాజీ వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ రెడ్డి**

కాలనీవాసులు అందరూ నన్ను ఈ సీసీ కెమెరాలు ప్రారంభోత్సవంలో భాగస్వామిని చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ఒక కాలనీలో ఏదైనా సమస్య ఉన్న ,మనం ఏదైనా మంచి కార్యక్రమం చేయాలనుకున్న అందరం సమిష్టిగా ఉంటే దానిని త్వరితగతిలో ఏర్పాటు చేసుకోగలుగుతామని ఈ కాలనీవాసులందరూ నిరూపించారని, అదేవిధంగా ఈ కాలనీ ఎంట్రన్స్ లో శివాలయం కాలనీవాసులు అందరికీ శివుడు ఒక మహాభాగ్యం అని ఆ శివాలయం ఒక రక్షణ కవచంలా ఉందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. అందరూ సమిష్టిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మిగతా కాలనీ వాసులందరికీ ప్రేరణ కల్పిస్తుందని చామ సంపూర్ణ రెడ్డి అన్నారు.

**కాలనీ వాసులకు పార్కు మరియు కమ్యూనిటీ హాల్ ఏర్పాటు కోసం అన్ని రకాలుగా కృషి చేస్తా-చామ విజయ శేఖర్ రెడ్డి**

సీనియర్ కాంగ్రెస్ నాయకులు చామ విజయ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ శివ బాలాజీ నగర్ కాలనీ వాసులందరూ నా కుటుంబ సభ్యులు నా ఇంట్లో ఫ్యామిలీ మెంబర్స్ కు ఎంత ప్రాధాన్యత ఇస్తానో ఈ కాలనీవాసులకు కూడా అంతే ప్రాధాన్యతనిస్తానని సంతోషంగా తెలియజేశారు, వీరందరూ కలిసి ఈ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషమని వారికి కావలసినటువంటి కమ్యూనిటీ హాల్ మరియు పార్క్ ఏర్పాటు విషయంలో నేను అన్ని రకాలుగా కృషిచేసి సాధ్యమైనంత త్వరలో ఏర్పాటు చేపిస్తానన్నారు.

**సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం తోడుబాటునందించిన కాలనీవాసులందరికీ ధన్యవాదాలు-ప్రెసిడెంట్ రెడ్డి వీర్రాజు**

మా కాలనీ వాసులందరూ ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం ఎంతో సమిష్టిగా కృషి చేశారని ప్రతి ఒక్కరూ మమేకమై పని చేశారని అదేవిధంగా కాలనీవాసులు అందరూ ఆర్థికంగా ప్రోత్సాహాన్ని అందించారని వారందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ప్రెసిడెంట్ రాజు అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులకు మరియు కాలనీవాసులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులతో పాటు ఎస్సై లక్ష్మీనారాయణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జోర్క శ్రీరాములు,యువ నాయకులు కొండల్ గౌడ్, హర్షవర్ధన్ రెడ్డి మరియు కాలనీవాసులందరూ పాల్గొన్నారు.















